విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బుధవారం 21, ఆగష్టు-2024 4 పేజీలు

దసరా ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కావలి :కావలి పట్టణం 32వ వార్డులోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో అక్టోబర్ లో జరుగు దసరా ఉత్సవాలకు సంబందించిన వాల్ పోస్టర్స్ ను మంగళవారం వారి కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అక్టోబర్ 3వ తేదీ నుండి అక్టోబర్ 12వ తేదీ వరకు 10 రోజుల పాటు దసరా ఉత్సవాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలో అమ్మ వారు దర్శనం ఇవ్వడం జరుగు తుందని తెలిపారు.. భక్తులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పల్లపు మోహన్, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

దేశ రాష్ట్ర రాజకీయాల్లో సిపిఐ పోరాటాలకు ప్రత్యేక పాత్ర

జగన్ నియంత పాలనకు బుద్ధి చెప్పిన ప్రజానీకం

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: దేశ రాష్ట్ర రాజకీయాల్లో సిపిఐ పోరాటాలకు ప్రత్యేక పాత్ర ఉందని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ నెల్లూరు జిల్లా జనరల్ బాడీ సమావేశం నగరంలోని సంతపేట లో ఉన్న ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా గత కొన్నేళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ చేసిన పోరాటాలు ఉద్యమాలపై చర్చించారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ ఎన్నికల ముందు ప్రతి ప్రచార సభలో ఈసారి 400 సీట్లు సాధిస్తామని ఊదరగొట్టారని ఎద్దేవా చేశారు. చివరకు చావు తప్పి కన్ను లొట్ట పోయిన విధంగా అధికారానికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని తెలిపారు. దాంతో పలు రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పాలన సాగించారని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి నియంత పోకడలకు ప్రజలు విసిగిపోయారన్నారు. అక్రమ అరెస్టులు, ఉద్యమాల అణచివేత తప్ప అభివృద్ధి శూన్యంగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి వైఖరితో వైసిపి 11 స్థానాలకే పరిమితమైందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తరచు తనకు 40 శాతం మంది ప్రజల ఓట్లు వేశారని చెబుతుంటారని, ఆ 40 శాతం మంది కోసం అయినా ఆయన అసెంబ్లీలో తన వాణి వినిపించాలని సూచించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాల ద్వారా ప్రజల్లోనే ఉంటుందని అన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 26వ తేదీ నాటికి సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని అన్నారు. ఎంపీలు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రులు లేకపోయినా ప్రజల సహకారంతో వందేళ్లు పార్టీ పనిచేయడం గర్వకారణం అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ పేదల పార్టీ పేదల పక్షాన పోరాటాలు చేసే పార్టీ అని కొనియాడారు. పేదల పక్షాన పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించామని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనపై సిపిఐ ఎన్నో పోరాటాలు చేసిందని, దాని ఫలితమే రాష్ట్రంలో నియంత పాలన అంతమొందిందని తెలిపారు. భవిష్యత్తులో ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, నంది పోగు రమణయ్య, మధు, అరిగెల సాయి, సురేష్, షానవాజ్, మున్వర్, శంకర్ కిషోర్, మున్నా, సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు, శీనయ్య తదితరులు పాల్గొన్నారు

హుస్సేన్ కుంటకట్టపై సమాధులు ధ్వంసం..!

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని కొందరు తమ పొలాలకు దారిని ఏర్పాటు చేసుకునేందుకు సర్వే నెంబర్ 1137లో ఉన్న హుస్సేన్ కుంట కట్టపై ఉన్న సమాధులను సైతం ధ్వంసం చేశారని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. గత వందల సంవత్సరాల నుంచి హుస్సేన్ కుంట పట్టణ ప్రజల దాహార్తి తీర్చే ప్రధాన నీటి వనరు అని వారు తెలిపారు. ఈ కుంట నిండితే పట్టణంలో బోరు బావులలో పుష్కలంగా నీరు ఉంటుంది లేకపోతే బోరు బావులు ఎండిపోతాయని ప్రజలు తెలియజేశారు. గతంలో కుంట కాల్వను ఆక్రమిస్తున్నారని రెవెన్యూ అధికారులు సమాచారం అందడంతో పాటు వివిధ పత్రికల్లో మీడియాలో వచ్చిన వార్తలకు ఎట్టకేలకు తహశిల్దార్ స్పందించారు. అప్పటి తాసిల్దారు విఆర్ఓ ని పంపించి తొలగించిన కుంట కట్టను మరల ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజులుగా పొలాలు శుభ్రం చేసుకునే నేపంతో కుంటలు కట్టను మరో మారు ధ్వంసం చేయడంతో పాటు సమాధులను ధ్వంసం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ దురాక్రమణం అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అర్హులైన వారందరికి ఓటు హక్కు.. సూర్యతేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నగర పాలక సంస్థ పరిధిలోని నెల్లూరు సిటీ 117 నియోజకవర్గంలో జనవరి 2025 తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతను గుర్తించి, వారందరికీ ఓటు హక్కు నమోదు చేయించాలని కమిషనర్,ఈ.ఆర్.ఓ సూర్యతేజ ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల విభాగం అధికారులు, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ అధికారులతో "స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలెక్టోరల్ రోల్స్ - 2025" సమీక్షా సమావేశాన్ని కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా అందుకున్న అన్ని దరఖాస్తులను పారదర్శకంగా విచారించి అర్హులను గుర్తించాలని సూచించారు. అర్హులైన వారి నమోదుకు జాబితాలను సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. బి.ఎల్.ఓ లు తమ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలను సేకరించాలని, కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదయ్యేలా జాగ్రత్తలు వహించాలని సూచించారు. స్థిర నివాసం లేని వారు, సంచార జాతి ప్రజలను గుర్తించి ఓటరు నమోదుకు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. దివ్యాంగులు, వయో వృద్ధులను గుర్తించి వారి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని ఈ.ఆర్.ఓ సూచించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సేకరించిన వివరాలను ఉన్నతాధికారులు పారదర్శకంగా పరిశీలించాలని, వివరాల పరిశీలనకు స్వయంగా గృహాలను సందర్శించి ఓటర్లతో ప్రత్యక్షంగా మాట్లాడాలని ఈ.ఆర్.ఓ సూచించారు. సమావేశంలో ఏ.ఈ.ఆర్.ఓలు దేవీకుమారీ, షఫీ మాలిక్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి

- భూసేకరణ, నీటి వసతి, విద్యుత్ సదుపాయలు కల్పించాలి
- వేగంగా అనుమతులు ఇవ్వాలి
- పక్కాగా క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం అమలు
- లబ్ధిదారులకు పిఎంఈజిపి, పిఎం సూర్యఘర్ యోజన పథకాలు అందించేలా చర్యలు.. జిల్లా కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : జిల్లాలో వేగంగా పరిశ్రమలు స్థాపించేందుకు అన్నిశాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్ కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న భారీ పరిశ్రమలకు అన్ని అనుమతులు, భూసేకరణ, నీటివసతి, విద్యుత్ మొదలైన సదుపాయాలు వేగంగా కల్పించేందుకు అన్నిశాఖల అధికారులు కృషిచేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ దిశగా కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో వున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పనులు త్వరగా మొదలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు వస్తున్న దరఖాస్తులను నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. దరఖాస్తులను ఎందుకు తిరస్కరిస్తున్నారో ఆయా పరిశ్రమల నిర్వాహకులకు తెలిపి, రెక్టిఫికేషన్ చేయించి మళ్లీ ఆయా పరిశ్రమల నిర్వాహకుల చేత దరఖాస్తులు పెట్టించాలని అధికారులకు సూచించారు. క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం ద్వారా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఎన్ని యూనిట్లు పనిచేస్తున్నాయి? అవి ఇళ్లల్లో ఉన్నాయా? దుకాణాల్లో వున్నాయా, ఎంతమంది పనిచేస్తున్నారు వంటి వివరాలు సేకరిస్తూ సర్వే చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, ఆయా పథకాలను అందించి వారు మరింత ఆర్థికంగా వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేందుకు సహకరించాలన్నారు. ఇళ్లల్లో యూనిట్లు నిర్వహిస్తున్న లబ్ధిదారులకు 300 యూనిట్ల వరకు ఎపిఎస్‌పిడిసిఎల్ ద్వారా ఉచిత విద్యుత్ అందించే ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం, యూనిట్ల విస్తరణ, మరొక యూనిట్ స్థాపనకు పిఎంఈజిపి పథకాన్ని బ్యాంకర్లతో మాట్లాడి అందించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులందరికి పిఎంఈజిపి పథకం వర్తించేలా లబ్ధిదారుల

పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)
సర్వే చేసి ఎంతమేర రుణం అవసరమో తెలుసుకుని దరఖాస్తు చేయించాలన్నారు. రెడిమెడ్స్, గోల్డ్, ఆఫ్‌సెట్, వెబ్‌ప్రింటింగ్, నోట్‌బుక్ తయారీ క్లస్టర్ లబ్ధిదారులను ఎంపిక చేసి ఖాదీ విలేజ్ ఇండస్ట్రీయల్ బోర్డు, జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టా లన్నారు. ఈ సమావేశంలో జిఎం సుధాకర్, ఎపిఐఐసి జడ్ఎం విజయ రత్నం, డిపివో సుస్మిత, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, సోమశిల,కండలేరు ప్రాజెక్టుల ఎస్ఈలు ఎం.వి.రమణారెడ్డి, బి.వి.రమణారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ రాజశేఖర్, ఉపకార్మికశాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పేర్లు మార్చడం తప్ప ఏం చేశావ్?

సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫైర్

నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రెస్‌మీట్.

సంగం బ్యారేజీకి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరు

నెల్లూరు బ్యారేజీకి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేరు

ఆ ప్రాజెక్టుల పేర్లు ఇప్పుడు ఎందుకు మార్చారు?

ఈ పని తప్ప, ఏం అభివృద్ధి చేశారో చెప్పగలరా?

సీఎం చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన కాకాణి

సోమశిల ప్రాజెక్టు ఆద్యుడిని అని చెప్పుకుంటున్నారు!

ఏనాడైనా సమగ్ర సోమశిల గురించి ఆలోచించారా?

ఇంతకన్నా సిగ్గుచేటు మరొకటి ఉంటుందా?

ప్రెస్‌మీట్‌లో చంద్రబాబుకు మాజీ మంత్రి చురకలు

విశాలాంధ్ర- నెల్లూరు: నెల్లూరు జిల్లాలో ప్రాజెక్టుల పేర్లు మార్చడం తప్ప, చంద్రబాబు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. సంగం బ్యారేజీకి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరు, నెల్లూరు బ్యారేజీకి నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు పెడితే వాటిని ఎందుకు మార్చారని సీఎంను సూటిగా ప్రశ్నించిన ఆయన, ఆ పని తప్ప ఏం అభివృద్ధి చేశారో చెప్పగలరా? అని గట్టిగా నిలదీశారు. సోమశిల ప్రాజెక్టుకు తానే ఆద్యుడిని అని సీఎం చెప్పుకుంటున్నారన్న కాకాణి, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు, ఏనాడైనా సమగ్ర సోమశిల గురించి ఆలోచించారా? అంటూ, ఇంతకన్నా సిగ్గుచేటు మరొకటి ఉంటుందా? అని విమర్శించారు. సోమశిల ప్రాజెక్టు సామర్థ్యం 76 టీఎంసీలు కాగా, చంద్రబాబు సీఎంగా ఉన్న 14 ఏళ్లలో ఏనాడూ, అది సగం కూడా నిండలేదని, వైయస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాకే.. సంగం, నెల్లూరు రెండు బ్యారేజీలను జగన్‌గారు పూర్తి చేశారని మాజీ మంత్రి గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టులకు మేకపాటి గౌతమ్‌రెడ్డి, నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్లు పెడితే అభ్యంతరం ఏమిటన్న ఆయన, వాటి పేర్లు మార్చడం సరికాదని స్పష్టం చేశారు. వెంటనే ఆ పేర్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.సమగ్ర సోమశిల గురించి ప్రస్తావించిన మాజీ మంత్రి, 2004లో మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డిగారు సీఎం అయ్యాకే, ఆ ప్రాజెక్టు పనులు వేగంగా జరిగాయని, ప్రాజెక్టు సామర్థ్యాన్ని రెట్టింపు చేసిన ఆయన, దాన్ని నింపడానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని కూడా 11వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కులకు పెంచారని గుర్తు చేశారు. బనకచర్ల నుంచి కుందూనదికి ఉన్న ప్రవాహాన్ని 3వేల క్యూసెక్కుల నుంచి 11వేల క్యూసెక్కులకు పెంచాలన్న గత నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

మాతా శిశు మరణాలను తగ్గించడానికి నిర్దిష్టమైన చర్యలు

జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశం

విశాలాంధ్ర-నెల్లూరు : మాతా శిశు మరణాలను తగ్గించడానికి నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో మాతా శిశు మరణాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు జిల్లాలో సంభవించిన ఆరు మరణాల గురించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హై రిస్క్ ఉన్న కేసులను ముందుగానే గుర్తించి ఆధునిక వసతులున్న జి జి హెచ్ లాంటి పెద్ద ఆసుపత్రులకు తరలించాలన్నారు. చివరి నిమిషంలో పి హెచ్ సి ల నుండి పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయడంవల్ల ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉండదన్నారు. అదేవిధంగా మొదటిసారి చెకప్ కు వచ్చినప్పుడే ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు లను పరిశీలించి, ఆయా కార్డులు లేనివారికి ఇప్పించుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పీహెచ్సీ, సిహెచ్సి స్థాయిలోనే పేషంట్ వివరాలను అభ యాప్ లో నమోదు చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మాతా శిశు మరణాలు సంభవించినప్పుడు ఆయా కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించి తప్పనిసరిగా పోస్ట్ మార్టం చేయుటకు కృషి చేయాలన్నారు. ఈ విషయమై వైద్యాధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా సరైన రక్త నిల్వలు అందుబాటులో ఉండేట్లుగా చూసుకోవాలని, అవసరమైతే రెడ్ క్రాస్ సంస్థతో మాట్లాడి ప్రతినెల రక్త సేకరణకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పెంచలయ్య, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, జి జి హెచ్ సూపరింటెండెంట్ సిద్దా నాయక్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు పాస్‌ల పేరుతో దందా

ఆర్టీసీ 2వ డిపో వద్ద ఎఐఎస్ఎఫ్ ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె: అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మదనపల్లి ఆర్టీసీ బస్టాండ్ 2 వ డిపో బస్సు పాస్ కౌంటర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ మదనపల్లి పరిసర ప్రాంతాల నుండి విద్యార్థులు వివిధ కళాశాలలకు, పాఠశాలలకు ఆర్టీసీ బస్సుల నుండి ప్రయాణం చేస్తున్నారు. అయితే వారికి బస్సు పాసు రుసుము చెల్లించి తీసుకుంటున్నారు.అయితే ఇక్కడ ఎపిఎస్ఆర్టీసీ నిర్ణయించిన రుసుము కంటే బస్ పాస్ కౌంటర్ సిబ్బంది అక్రమ వసూళ్లు విద్యార్థుల నుంచి చేస్తున్నారని అలాగే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పేరుతో అలాగే బస్సు పాస్ వెనుకల ప్రిన్సిపల్ సైన్, సిలు లేదని విద్యార్థుల నుండి దాదాపుగా 50 రూపాయలు వరకు వసూళ్లు చేస్తున్నారని, ఈ విద్యా సంవత్సరంలో 90% బస్సు పాసులు నమోదు అయ్యాయని దాదాపుగా రోజుకు 3000 నుంచి 4000 వరకు ఇక్కడున్న సిబ్బందికి ఆదాయం వస్తుందని అన్నా రు. ధర్నా తగనంతరం 1వ పట్టణ డీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో మదనపల్లి నియో జకవర్గ ఉపాధ్యక్షులు వినయ్, సహాయ కార్యదర్శి కమలాకర్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనాథ్,భాను ప్రసాద్, ఉపాధ్యక్షులు మహేష్,షారుక్, బాలాజీ,మనోజ్,శ్రీకాంత్, సాయి, కిరణ్,కిషోర్ ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దిగ్విజయం..ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లి :పట్టణంలో మూడు రోజులుపాటు అట్టహాసంగా నిర్వ హించిన ముందస్తు 78వ స్వాతంత్ర దినో త్సవ వేడుకలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ధన్య వాదాలు చెప్పారు. మంగళవారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు దాత లకు, వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన పాఠశాలలు, కళాశాలల కరస్పాం డెంట్లు,పార్టీ నాయకులను శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల కన్వీనర్లు డాక్టర్ ఎన్.సేతు, వెంకటరెడ్డి కళాశాలల అధినేత వెంకటరెడ్డి, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు, విద్యోదయ శ్రీనివాసులు నాయుడు, గౌతమ్ స్కూల్ కరస్పాం డెంట్ లక్ష్మీ నారాయణ, వివేకానంద కృష్ణప్ప, మదనపల్లి జూనియర్ కాలేజ్ మహేశ్వర్ రెడ్డి, శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల నిర్మల్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పులివెందుల హౌసింగ్ బిల్డింగ్ సొసైటీలో సభ్యత్వం కలిగిన తమకు ఇంటి ప్లాటు కేటాయించకుండా మోసం చేసిన వారినుండి తమకు తగిన న్యాయం చేయాలని బాధితురాలు రోజలిన్ కోరారు.మంగళవారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. తాను పులివెందుల ప్రాంతంలో పనిచేస్తూ పదవీ విరమణ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో స్వంతిల్లు ఉండాలన్న ఉద్దేశ్యంతో 1991లోనే తాను సొసైటీకి ప్లాట్‌కు డబ్బులను కట్టడం జరిగిందన్నారు. తొలుత డబ్బులను రాబట్టిన సొసైటీ నిర్వాహకులు ప్లాట్ కేటాయించకుండా పలుమార్లు తిప్పు కోవడం జరిగిందన్నారు. ప్లాట్లకు సంబంధించి ముందుగా డబ్బు చెల్లించిన వారికి కేటాయింపులు జరపాల్సి ఉండగా రోజలిన్‌కు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కాల క్రమంలో కొన్ని రోజులకు ఇప్పటికే ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని చెబుతూ చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. ఈ విషయంగా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశా మని, ఈ అంశాన్ని జిల్లా ఎస్పీకి విన్నవించాలని నిర్ణయం జరిగిం దన్నారు. ఇటువంటి తరుణంలో పులివెందుల హౌస్ బిల్డింగ్ సొసై టీని రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ విషయంగా బాధితు రాలికి న్యాయం చేయని పక్షంలో సొసైటీపై కోర్టును ఆశ్రయిం చేందుకు తాము సిద్దంగా ఉ న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల విజయబాస్కర్,భాను మూర్తి, ప్రసాద్, పాల్గొన్నారు.

కావలి పురపాలక సంఘం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు ప్రకటన

ఆర్ఓసి నెం. 182/2024/ఇ1 తేది: 20-08-2024

కావలి పురపాలక సంఘం- ఇంజనీరింగ్ విభాగము- జనరల్ నిధులు నుండి రూ.49.98లక్షలతో టెండరు నెం.03,04, మరియు 14 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం 27-08-2024 సా॥ గం॥ 5.00 ల వరకు ప్రైజ్‌బిడ్ తెరవబడు తేది మరియు సమయం 28-08-2024 ఉ॥ గం॥10.00ల వరకు. మిగతా వివరములకు నందు సంప్రదించవలెను. సంప్రదించవలసిన సెల్ నెం. 94946 98929.

సం/- కమిషనర్, కావలి పురపాలక సంఘం.

పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌ను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి :ఇటీవల జరిగిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికల్లో ముసునూరు లోని జిల్లా పరిషత్ పాఠశాలలో చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన జలదంకి వెంకటయ్య మంగళవారం కావలి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జలదంకి వెంకటయ్యే ను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ జలదంకి వెంకటయ్య మాట్లాడుతూ కావలి శాసనసభ్యుల సహకారంతో ముసునూరు లోని జిల్లా పరిషత్ పాఠశాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి మందా శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, కూరాకుల సవీంద్ర ,యువ మోర్చ నాయకులు దేవండ్ల రాకేష్ ,స్థానిక తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పుట్టినరోజున పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర - కావలి :కావలి పట్టణం తుఫాన్ నగర్ నివాసులు విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభాకర రావు పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా పట్టణం లోని శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ నేడు తన పుట్టినరోజు సందర్భంగా పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. తమకు ఈ అవకాశాన్ని కల్పించిన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను అభినందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ ప్రభాకర్ రావు గత నాలుగు సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తూ ఉన్నారన్నారు. దానిలో భాగంగానే నేడు వారి పుట్టినరోజును పురస్కరించుకుని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,ఆ భగవంతుడు ప్రభాకర్ రావు కి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

కృష్ణపట్నం పోర్ట్‌లో ప్రకాశం విద్యార్థులు

18, 19

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఇ.ఇ.ఇ. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అరుదైన అవకాశం లభించిందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రిష్ణపట్నం పోర్టు సందర్శనతో పాటు అధికారులు తమ విద్యార్థిని విద్యార్థులకు ఓడల రాకపోకలు, లోడింగ్ అన్ లోడింగ్ వివరాలను సమావేశపు హాలులో వీడియోల ద్వారా బోధించారని అధ్యాపకులు ఏడుకొండలు, ఆరిఫ్, గురుశేషు, నౌషానిలు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో భాగస్వాములైన డిప్లమో రెండవ సంవత్సర %జు.జు.జు% విద్యార్థులకు 100% అదానీ గ్రూపులో ఉద్యోగాలు సాధిస్తారని రామయ్య విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా అధికారులతో సమన్వయమైన తీరు ఆసక్తికరంగా ఉందని అధ్యాపకులు వెల్లడించారు. ఈ సందర్భంగా సందర్శనలో విద్యార్థుల స్పందనను ప్రశంసిస్తూ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. విద్యార్థులు వెళ్లిన సమయంలో పోర్టుకు ఓడ రావడం తమ అదృష్టమని విద్యార్థులు హర్షాతి రేకం వ్యక్తం చేశారు. కాలేజీ అకడమిక్ ఇంన్ చార్జ్ ఎస్.ఎన్ మీరావలి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పోర్ట్ అధికారులు తమ పట్ల చూపిన ఆదరణకు అధ్యాపకులు విద్యార్థులు శాలువాతో సత్కరించారు.

బిజెపి పట్టణ పదాధికారుల సమావేశం

విశాలాంధ్ర - కావలి : భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని హోటల్ నమస్కార్ కాన్ఫరెన్స్ హాల్ నందు భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం గురించి, ప్రతినెల చివరి ఆదివారం ప్రధానమంత్రి మన్ కీ బాత్ వీక్షించే కార్యక్రమాన్ని కావలి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి బూతు స్థాయిలో వీక్షించేటట్లు ఏర్పాటు చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి,కావలి మున్సిపాలిటీ పరిధిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. కావలి మున్సిపాలిటీ లో పలు సమస్యలపై తీసుకోవలసిన చర్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి

విజయ్ కుమార్, కావలి అసెంబ్లీ కన్వీనర్ సత్యం ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంచిపాక కమల ,కావలి పట్టణ ఇంచార్జ్ గిరి కుమార్ గౌడ్, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు పునూరు మాధవి రెడ్డి,మరియు పదాధికారులు పాల్గొన్నారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశం నామ మాత్రంగా సాగింది. సమావేశానికి ఎంపీపీ గంగవరపు లక్ష్మి దేవి అధ్యక్షత వహించగా పూర్తిస్థాయిలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో వచ్చిన వారితోనే సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు జరిగే సమావేశంలో మండలంలోని పలు శాఖల అధికారులు, సర్పంచ్, ఎంపీటీసీ ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడంతో పలువురిని విస్మయానికి గురి చేసింది. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వ సభ్య సమావేశంలో వివిధ గ్రామాల సమస్యలు సమావేశంలో చర్చించి వాటిని పరిష్కరించుకొనేందుకు అవకాశం ఉండేదని ఇప్పుడు ఎవరు హాజరు కాకపోవడంతో మమా అనిపించి ముగించారు.

కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు తక్షణం జీతాలు చెల్లించాలని సిఐటియు పట్టణ కమిటీ నాయకులు కందుకూరు మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం సమర్పించారు. ప్రతినెల ఒకటవ తేదీన చెల్లించవలసిన జీతాలు 20వ తేదీ వచ్చిన కార్మికులకు చెల్లించలేదని 1 తేదీన జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాల్లో నిత్యవసర వస్తువులు పిల్లల చదువులు నెలవారీ కట్టవలసిన వడ్డీలు అనేక సమస్యల తోటి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీ అధికారులు వెంటనే మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి స్పందించి మాట్లాడుతూ త్వరితన జీతాలు చెల్లించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్ ఏ గౌస్ సిఐటియు నాయకులు ఎం ప్రసాద్ డి ఎం రాయుడు తదితరులు పాల్గొన్నారు.

మోపాడు పోలేరమ్మ గుడిలో చోరీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మోపాడులో పోలేరమ్మ తల్లి గుడిలో రాత్రి సమ యంలో చోరీ జరిగింది. దాదాపుగా 35 .గ్రాముల బంగారం, హుండీ పగలగొట్టి నగదును దుండగులు చోరీ చేశారు. గుడి కటకటాలకు వేసిన తాళము లను పగలగొట్టి దొంగతనం చేశారు. ఈ చోరీ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చేసి ఉంటారని గ్రామస్తులు భావిస్తున్నారు.

ఘనంగా సాయిబాబా 20వ వార్షికోత్సవం

విశాలాంధ్ర -అనంతసాగరం :మండల కేంద్రంలో మంగళవారం సాయిబాబా ఆలయ 20 వార్షికోత్సవం ఆలయ ధర్మకర్తలు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకు ఆలయ అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, బట్రెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో 300 మందికి పైగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బట్రెడ్డి నాగేందర్ రెడ్డి,సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ 77వ జయంతి

విశాలాంధ్ర - కావలి : మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 77వ జయంతి సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్ సురేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కావలి పట్టణంలోని జీడి కాంప్లెక్స్ దగ్గర ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్ సురేష్ బాబు మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం, పంచాయతీల అభి వృద్ధికి నిధులు తెప్పించి గ్రామాల అభివృద్ధికి పాటు పడ్డారని ఐటీ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ కన్వీనర్ కమలాపురి శ్రీనివాస్ గౌడ్, జలదంకి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, బోగోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంచి వెంకటేశ్వర్లు, దగదర్తి మండల అధ్యక్షులు టి వెంకటరమణయ్య, మైనారిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్కే జరీఫ్ ఎస్ కే రియాజ్,ఎస్ కే షఫీ,కావలి పట్టణ యువజన కాంగ్రెస్‌అధ్యక్షులు జంపాని శివకృష్ణ, జి.నవీన పాల్గొన్నారు.

ఈనెల 23వ తేదీన ఉపాధి గ్రామ సభలు

విశాలాంధ్ర-అనంతసాగరం :మండలంలోని అన్నీ గ్రామాలలో 23వ తేదీన ఉపాధి గ్రామసభలు నిర్వహించనున్నట్లు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆనంగి మధుసూదన్ రావు మంగళవారం తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి గ్రామసభలపై బాధ్యత వహించాలని ఆయన సూచించారు. 2024-2025 ఉపాధి పనులకు ఆమోదం తెలుపునున్నందున గ్రామాలలోని ఉపాధి గ్రామ సభలను గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .

శుభ్ దిన్ భోజన కార్యక్రమం

విశాలాంధ్ర -మర్రిపాడు :రాజుపాలెం ప్రాథమిక పాఠశాలలో శుభ్ దిన్ భోజన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన దొమ్మరాజు అనురాధ దాతృత్వంతో విద్యార్థులకు ప్రత్యేక వంటకాలతో విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆనందంగా విందు భోజనాన్ని ఆరగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కీ.శే.రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు ఇందిరా భవన్‌లో దివంగత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 80 వజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ 90వ దశకం లోనే ఎంతో స్ఫూర దృష్టితో వైద్య విజ్ఞానిక శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందడానికి మూల కేంద్రమైందని కొనియాడారు. ఆనాడు రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించిందని కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే చెందినదని అన్నారు.రాజీవ్ గాంధీనిభారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారని,దేశంలోకంప్యూటరైజేషన్,టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందిందన్నారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారని,రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించి దేశ పురోగతికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో. వేటూరి శ్రీనివాసులరెడ్డి జిల్లా కిసాన్ సంఘ అధ్యక్షులు, మోహన్ రెడ్డి ఎన్, స్టేట్ సెక్రటరీ, ఫయాజ్ సిటీ అధ్యక్షుడు, అడ్వకేట్ కే సంజయ్ కుమార్ మీడియా ఇంచార్జ్, ఫజలుద్దీన్ జిల్లా సెక్రెటరీ, మేడా మల్లి కిషోర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సయ్యద్ గౌస్ మొహిద్దిన్ కందుకూరు ఇంచార్జ్ యుగంధర్ మద్దూరు రాజగోపాల్ రెడ్డి , హుస్సేన్ భాష సోషల్ మీడియా మోహన్ ఎస్సీ సెల్ సుబ్బారావు ఐఎన్టీయూసీ గణేష్ యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఇర్ఫాన్ ఎస్ వి సుబ్బారావు షాన్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

డి బి ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - కావలి : కళ్ళు మానవ శరీర భాగాలలో ప్రధానమైనదని అప్తమాలజిస్ట్ డాక్టర్ సందీప్ పేర్కొన్నారు. శుక్రవారం మద్దూరు పాడు లోని డి బి ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో విద్యార్థిని, విధ్యార్థులకు కంటి పరీక్ష నిర్వహణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 250 మంది విధ్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళకు సంబంధించి జాగ్రత్తలు తగు సూచనలు ఇచ్చారు. మరియు అవసరమైన విద్యార్థులకు కంటి అద్దాలను సూచించారు. కళాశాల కరెస్పాండంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ నేటి సెల్ ఫోన్ ప్రపంచంలో కళ్ళను కాపాడుకోవటం ప్రతి ఒక్కరి భాద్యతగా భావించాలని తెలియజేసారు. పిలవగానే కళాశాల విచ్చేసిన డాక్టర్ సందీప్ కి మరియు ఈ క్యాంపు నిర్వహణ కార్యక్రమం ఏర్పాటు చేసిన మార్కెటింగ్ మేనేజర్ కె రామ్ బాబు, మరియు పి. ఆర్. ఓ. వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు.

సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అన్న క్యాంటీన్‌లో అన్నదానం

విశాలాంధ్ర - కావలి : అన్న క్యాంటీన్‌లో సెప్టెంబర్ 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మరియు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా 1200 మందికి అన్న క్యాంటీన్‌లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సాయంత్రం డిన్నర్ మూడు పూటలా ఉచితం గా అందించే విధంగా అన్న క్యాంటీన్ ఇంచార్జీ రమేష్‌కు డొనేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కావలి పట్టణ అధ్యక్షుడు పొబ్బ సాయి విఠల్, కావలి నియోజకవర్గ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, జనసేన పార్టీ కావలి పట్టణ ఉపాధ్యక్షుడు గడె నాగార్జున,కార్యదర్శి ప్రవీణ్ కుమార్,13 వ వార్డు ఇంచార్జీ రామాంజనేయులు,40 వ వార్డు ఇంచార్జీ మధు మరియు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా పనులు గుర్తించండి : డ్వామా పిడి. శ్రీనివాసులు

విశాలాంధ్ర-ఉదయగిరి : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఈనెల 23న జరిగే గ్రామ సభల ద్వారానే గుర్తించిన పనులకు గుర్తింపు లభిస్తుందని నెల్లూరు జిల్లా డ్వామా ఇంచార్జ్ పీడీ బి. శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో స్థానిక నియోజకవర్గంలోని జలదంకి మినహా అన్ని మండలాల ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టాలంటే ముందుగా గ్రామ సభల ద్వారానే గుర్తించాలన్నారు. పంచాయతీ గ్రామ సభల ద్వారా గుర్తింపు లభించిన పనులనే జిల్లాడ్వామా అధికారులు పరిగణలోకి తీసుకుంటారన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ రాష్ట్ర మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈనెల 23న అన్ని పంచాయతీలలో గ్రామ సభల నిర్వహించి గ్రామ సభల ద్వారానే ఉపాధి హామీ పనుల అనుమతి పొందాల న్నారు. అట్టి పనులనే జిల్లా డ్వామా అధికారులు గుర్తిస్తారని, గ్రామ సభల ద్వారా అనుమతి పొందని పనులను గుర్తిస్తామన్నారు ఉపాధి హామీ సిబ్బంది ఉపాధి కూలీలను సమన్వయ పరుస్తూ జాగ్రత్తగా పనులు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పనులలో యంత్రాలకు చోటు లేదన్నారు. ఇప్పటికే ఇరువురిని సస్పెండ్ చేశామని మరి కొంతమందికి మెమోలు జారీ చేశామన్నారు. ఉపాధి హామీ పథకంలో ఏమైనా అవతవకల జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. జాగ్రత్తగా ఉపాధి హామీ కూలిలకు సకాలంలో పనులు కల్పించండి, సమయపాలన పాటిస్తూ మీరు జాగ్రత్తగా ఉండండి అంటూ ఉపాధి హామీ సిబ్బందిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డ్వామా ఏపీడి గాయత్రి. ఎంపీడీవో ఈశ్వరమ్మ. కొండాపురం, కలిగిరి, వింజమూరు, దుత్తలూరు, వరికుంటపాడు, ఉదయగిరి,సీతారాంపురం మండలాల ఏపీవోలు, ఈసీలు, టిఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి.. కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర -నెల్లూరు కార్పొరేషన్ :నగర వ్యాప్తంగా పన్నుల వసూళ్ళ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా చేయాలని రెవెన్యూ అధికారులు, సిబ్బందిని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక మైపాడు గేట్ కూడలి, జాఫర్ సాహెబ్ కెనాల్, కిసాన్ నగర్, జాకీర్ హుసేన్ నగర్ పార్క్, సుబేదార్ పేట, ఏ.బి.ఎమ్ చర్చ్, గాంధీ బొమ్మ తదితర ప్రాంతాలలో పర్యటించారు. జేవీఆర్ కాంప్లెక్స్ లోని దుకాణదారులతో మాట్లాడి పన్నుల చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమయానుకూలంగా పన్నులను చెల్లించి ప్రతిఒక్కరూ నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం స్థానిక జాఫర్ సాహెబ్ కెనాల్ ట్యాంక్ బండ్ ను కమిషనర్ పరిశీలించారు. ట్యాంక్ బండ్ పై మొక్కలు నాటి పచ్చదనం పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలువలో స్థానికులు వ్యర్థాలు వేయకుండా మెష్ లాంటి నిర్మాణాలతో చర్యలు తీసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక పరిసరాలను ప్రజలు శుభ్రంగా ఉంచేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ డీఈ అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు సమద్, కృష్ణ కిషోర్, సచివాలయ అడ్మిన్, శానిటేషన్, అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆఫ్రాన్ గుత్తేదారు ప్రతినిధిపై జిల్లా అధికారులు గుర్రు.?

విశాలాంధ్ర-అనంతసాగరం : ఈనెల 19న సోమశిలలో జరిగిన సీఎం చంద్రబాబు సభకు ఏర్పాట్లు చేసేందుకు జిల్లాయంత్రాంగం పనుల్లో నిమగ్నమయ్యారు. సోమశిల ప్రాజెక్టు ఆఫ్రాన్ పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్ తరపున ఉన్నప్రతినిధి సోమశిల ప్రాజెక్టు అధికారులకు కనీస సహకారం అందించలేకపోయారు. ఆయన ప్రవర్తన అధికారులను విస్తుపోయెల చేసింది. ఆదివారం రాత్రికి హైస్కూల్ ప్రాంగణంలో హెలిప్యాడ్ నిర్మాణం కోసం జిల్లాయంత్రాంగం పనులు చేస్తుంటే సదరు కాంట్రాక్టర్ సిమెంట్ కాంక్రీట్ అందించకపోవడం జిల్లా అధికారులు ఆగ్రహానికి లోనైనారు. దాంతో రాత్రి పూట ఇతరప్రాంతాల నుంచి కాంక్రీట్ మిక్సర్ తీసుకరావాల్సి వచ్చిందనీ గురుకులం వద్ద పనిచేస్తున్న జెసిబి యంత్రాన్ని సైతం సదరు కంపెనీ వెనక్కి పిలిపించి అధికారులను ఇబ్బంది పెట్టడం గమనార్హం. దీనిపై సంగం సీఐ చేసిన ప్రయత్నం ఫలితం లేకపోయింది. ఇలాంటి గుత్తేదారులకు వంద కోట్ల రూపాయల విలువైన అప్రాన్ పనులను సోమశిల జలాశయ అధికారులు ఎలా కట్టబెడతారనే విషయం మండల ప్రజల్లో చర్చినీయాంశంగా మారింది.

ఉపాధ్యాయుల సర్దుబాటుపై కౌన్సిలింగ్

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలోనీ విద్యావనరుల కేంద్రంలోమంగళవారం ఎంఈఓ 1 జానకిరామ్, ఎంఈఓ 2 కాటన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మండలంలోని ఖాళీ వివరాలను ఉపాధ్యాయులకు వివరించారు. కౌన్సిలింగ్ పాల్గొన్న ఉపాధ్యాయులకు పాఠశాలలను అలాట్మెంట్ చేసి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రశాంతంగా ఉపాధ్యాయుల సర్దుబాటు కౌన్సిలింగ్ జరిగింది.

దోమ పుట్ట కూడదు.. కుట్టకూడదు

విశాలాంధ్ర -రాపూరు : ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా రాపూరు మండలంలోని వెపినాపి అరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీలా రాజ్యకుమారి ప్రత్యక్ష పర్యవేక్షణలో సిబ్బందితో కలిసి సూపర్ లింగమూర్తి మండలంలోని కండలేరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల,కళాశాలలోని విద్యార్థుల కుమంగళవారం అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలియజెస్తూ రోనాల్డ్ రాస్ మలేరియా వ్యాధి ఆడ అనాఫిలస్ దోమ ద్వారా మానవులలో వ్యాపి స్తుందని 1897 సంవత్సరం ఆగష్టు 20వ తేది సికింద్రాబాద్‌లోని మిలి టరీ కంటోన్మెంట్ హాస్పిటల్‌లో మొట్టమొదట కనుక్కోవడం జరిగిందని, మంగళవారం ప్రపంచ దోమల దినో త్సవంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించడం జరిగిందని ప్రమీలా రాజ కుమారి తెలియజేసారు. హెల్త్ సూపర్ వైజర్ జి. లింగమూర్తి మాట్లా డుతూ దోమ పుట్టకూడదు - దోమ కుట్టకూడదు అంటే దోమల పెరుగుదలను లార్వా దశ లోనే అడ్డుకోవాలని, వాటిని లార్వా సర్వే ద్వారా గుర్తించి నిర్మూలించాలని చెప్పడం జరిగింది,తప్పనిసరిగా వారంలో ఒక రోజు అనగా శుక్రవారం ఫ్రైడే - డ్రైడే పాటించాలని, ఇంటి పరిసరాలలోని వృధా నీటి నిల్వలను తొలగించాలని,వారం లో ఒకరోజు ఇంటిలో నీరు నింపుకునే అన్ని తొట్టెలను పాత్రలను శుభ్రపరచుకోవాలన్నారు. మురుగునీటి కాల్వలలో పూడిక తీసి నీరునిల్వ లేకుండా చూసుకోవాలని, అలాగే దోమలు కుట్టకుండా రాత్రి పూటప్రజ లందరూ దోమతెరలు వాడాలని పగలు దోమలు కుట్టకుండా పొడవాటి దుస్తులు ధరించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. ప్రమీలా రాజకుమారి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, హెల్త్ సూపర్ వైజర్ జి. లింగమూర్తి ఎఎన్ఎంలు శిరీష,ఎం బిలక్ష్మి,ఎం ఎల్‌హెచ్‌పి శ్రావణి, ఆశ కార్యకర్తలు పాఠశాల స్టాఫ్ నర్స్ గౌరి పాల్గొన్నారు.

ఆర్ట్ గ్లోబ్ కిడ్స్ మాల్‌లో బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : కోటమిట్టలోని మస్కట్ వీధిలోని ఆర్ట్ గ్లోబ్ కిడ్స్ మాల్ లో సోమవారం రాత్రి బహుమతుల ప్రదానం జరిగింది. సికిందర్ గ్రూప్ అధినేత అఖిల్, సీనియర్ జర్నలిస్ట్ ఫయాజ్, రబ్బాని, మదీనా గ్రూప్ అధినేతలు, షోయబ్, ఉస్మాన్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాల్ అధినేత రాహిల్ తాజ్ మాట్లాడుతూ యువతలో విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచడమే ఈ క్రీడల ఉద్దేశమని తెలిపారు. ఆర్ట్ గ్లోబ్ లో శనివారం ఇండోర్ గేమ్స్ ఆటల పోటీలు శనివారం నుంచి మూడు రోజుల పాటు జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతకు పదివేలు, రెండో విజేతకు 3వేలు, మూడో విజేతకు 2 వేల నగదు చొప్పున బహుమతులను అందజేశారు. అలాగే ఈ పోటీల్లో పాల్గొన్న ఆటగాళ్ల పేర్ల నుంచి లక్కీ డిప్‌లను తీసి మదీనా గ్రూపు వారు 15 వాచ్ లను బహుకరించారు. ఈ ఆటల పోటీలకు ప్రముఖ వ్యాపార సంస్థలైన డాక్టర్ కిషోర్ రత్నం స్కూల్స్ గ్రూప్, వైజయంతి గ్రూప్, సికిందర్ టీ గ్రూప్, ది జైల్ మంది, ఎస్జెబి చికెన్ షాప్ వారు స్పాన్సర్ షిప్‌ను అందించారు.